## ఘనంగా పాండురంగ స్వామి రథోత్సవం

అగళి, జులై 18 ప్రభాతవార్త



పుర వీధుల్లో రథోత్సవం జరుగుతున్న దృశ్యం

మండ కేంద్రంలో వెలిసిన పాండురంగ స్వామి రథోత్సవం గురువారం అగళిపు రవీధుల్లో ఘనంగా నిర్వహించారు. ఏకాదశి ద్వాదశిని పుర స్కరించుకుని ఆషాఢ మాసంలో ప్రత్యేకంగా పాండురంగస్వామి పూజలు, వేడుకలు, అభిషేకాలు జరగడం ఆనవాయితీ. ఆ విధంగానే రెండు రోజులపాటు పాండురంగస్వామి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. రథంపై స్వామి ఉత్సవ విగ్రహాలను అలంరించి వివిధ పుర వీధుల్లో తిప్పారు. భక్తులు పూజల్లో పాల్గొని మంగళ హారతి, ప్రసాదాన్ని తీసుకున్నారు. ఈ రథోత్సవంలో పాల్గొన్న భక్తులకు ఆలయం వారు భోజన వసతిని ఏర్పాటు చేశారు.

## సబ్ కలెక్టర్ చొరవతో బాగుపడ్డ రోడ్డు

అగళి, జులై 18 ప్రభాతవార్త



రోడ్డు పనులను చేయిస్తున్న తహశీల్దారు, సర్పంచు

సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ చొరవతో కార్యాలయాలకు వెళ్లే రోడ్డు పనులను తహశీల్దారు వెంకటేశ్వరరావు, సర్పంచు లక్ష్మమ్మ, హనుమంతరాయప్పలు దగ్గరుండి పనులను చేయించారు. చిన్న పాటి వర్షానికే ఎక్కువ నీళ్లు నిలబడటం ఇబ్బందికరంగా ఉన్న విషయాన్ని సబ్ కలెక్టర్, తహశీల్దారు, కార్యదర్శి రంగనాథ్‌కు ఆ పనులను చేయించాలని ఆదేశించిన 48 గంటల్లో అక్కడ పనులను చేయించారు. ఇక్కడ ఆర్ఐ గుర్రప్పతోపాటు కార్యదర్శులు వడ్డే గౌడ్, కార్తిక్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా రంగనాథస్వామి వేడుకలు

అగళి, జులై 18 ప్రభాతవార్త



స్వామిని అలంకరించిన దృశ్యం

ఏకాదశి, ద్వాదసిని పురస్కరించుకుని అగళిలో వెలిసిన పురాతన రంగనాథస్వామి ఆలయంలో ఘనంగా వేడుకలు జరిగాయి. స్వామిని వివిధ రకాల పూలతో అలంకరించారు. వేకువ జామునుంచే రెండు రోజులుగా అభిషేకాలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో వేడుకల్లో పాల్గొన్నారు. మహామంగళ హారతి అనంతరం ప్రసాదాన్ని వితరణ చేశారు.

## పరారైన రిమాండ్ ఖైదీను పట్టించిన ఉరవకొండ పోలీసులు

**- మార్కాపురంవద్ద రైలు దిగి తప్పించుకున్న ఖైదీ నరేష్**

ఉరవకొండ, జూలై 18 ప్రభాతవార్త



పట్టుబడిన రిమాండ్ ఖైదీను విశాఖ పోలీసులకు అప్పగిస్తున్న ఉరవకొండ పోలీసులు

అనంతపురం కోర్టులో హాజరుపర్చి విశాఖ సెంట్రల్ జైలుకు తరలిస్తుండగా నిన్నటిరోజు పోలీసుల కళ్లుగప్పి రైలు నుంచి దిగి పరారైన డిమాండ్ ఖైదీ నరేష్‌ను ఉరవకొండ పోలీసులు గురువారం పట్టుకొని విశాఖ పోలీసులకు అప్పగించారు. పోలీసుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...గంజాయి రవాణా కేసులో పట్టుబడిన గుత్తి మండలం పి.కొత్తపల్లి గ్రామానికి చెందిన నరేష్‌ను విశాఖ పోలీసులు బుధవారం అనంతపురం కోర్టులో హాజరుపర్చడానికి తీసుకొచ్చారు. కోర్టులో హాజరుపర్చిన అనంతరం అతన్ని విశాఖకు తరలిస్తుండగా మార్కాపురంవద్ద పోలీసులకళ్లుగప్పి రైలుదిగిన రిమాండ్‌ఖైదీ నరేష్‌తప్పించుకొని పారిపోయాడు. దీంతో పోలీసులువిస్తృతంగా గాలింపుమొదలు పెట్టారు. ఈ క్రమంలోనే రిమాండ్ ఖైదీ నరేష్ ఉరవకొండకు చేరుకొని స్థానిక కణేకల్లు క్రాస్ రోడ్డులో తనవద్ద గంజాయి ఉంది ఎవరైనా కొనుక్కుంటారా అని స్థానికులు కొందరిని అడగ్గా అనుమానం వచ్చిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో యుపీఎస్ సీఐసురేష్‌బాబు నేతృత్వంలో హెడ్‌కానిస్టేబుళ్ళు కుళ్లాయప్ప, అంజి, కానిస్టేబుళ్ళు కులశేఖర్‌రెడ్డి, సోమశేఖర్ బృందం చాకచక్యంగా అతన్నిపట్టుకుంది. ఈ క్రమంలోనే విశాఖ పోలీసులకు సమాచారం అందించి రిమాండ్‌ఖైదీ నరేష్‌ను వారికి అప్పగించగా వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## హెల్మెట్ ధరించండి ప్రాణాలను పరిరక్షించుకోండి

మడకశిర జులై 18 ప్రభాతవార్త;



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టు ఆవరణం నుండి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఆర్.అశోక్‌కుమార్ గారి ఆధ్వర్యంలో గురువారం ఉదయం ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్లు ధరించాలని అవగాహన ర్యాలీ నిర్వహించారు. కోర్టు ఆవరణం నుండి పట్టణంలో హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలని పాటించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సిఐమనోహర్, రూరల్ సిఐరాజ్‌కుమార్, న్యాయవాదులు కిష్టప్ప, గోపినాథ్, బాబు నాయక్, కోర్టు సిబ్బంది ప్రవీణ్‌కుమార్, జయకృష్ణ, కానిస్టేబుల్ బాలకృష్ణ, సచివాలయ ఉద్యోగులు, పోలీస్‌సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తప్పెటకొట్టలేదని దళితునిపై దాడి

పావగడ, జులై 18 ప్రభాతవార్త

పావగడ తాలూకాలోని తిరుమణి పోలీస్‌స్టేషన్ పరిధిలోని అప్పాజిపల్లిలో బుధవారం జరిగిన వీరచిన్నయ్య జాతరలో తమ ముందు మొదట తప్పెట కొట్టలేదని నాగరాజుపై మహేంద్ర,రవి,వెంకట్రామ,పవన్,మారుతిలు గుంపుగావచ్చి నన్ను చితకబాదారని అంతేకాకుండా నన్ను కులం పేరుతో దూషించి అవమాన పరిచారని నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుని ఫిర్యాదు మేరకు తిరుమణి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## తొలి ఏకాదశికి శ్రీ లక్ష్మినరసింహస్వామికి ప్రత్యేక పూజలు

చెన్నేకొత్తపల్లి, జులై 18 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఎర్రజిన్నన్న గారి పల్లి వద్ద కొండమీద వెలసిన శ్రీ లక్ష్మినరసింహస్వామికి తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా స్వామివారికి ఆలయ కమిటీసభ్యులఆధ్వర్యంలో గురువారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. బుధవారం రోజు తొలి ఏకాదశి రోజున ఏ చిన్న పని చేసిన ఆఅది 1000రెట్లు ఫలితాలను ఇస్తుందని చెప్పడంతో అనేక మంది ఉపవాస దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎర్రజిన్నాన్న గారి పల్లి కొండమీద వెలసిన శ్రీ లక్ష్మినరసింహస్వామికి అలాగే చెన్నేకొత్తపల్లిసమీపాన కనుమ వెంకటేశ్వర స్వామి వారికి వివిధ రకాల పూలతో ప్రత్యేక అలంకరణతో విశేష పూజలు తొకసాగాయి. ఈ దేవాలయాలకు స్వామివారి దర్శనార్థం భక్తులు ఈ సందర్భంగా స్వామివారు ప్రత్యేక అలంకరణతో ప్రజలకు దర్శనమిచ్చారు.

## హెల్మెట్ ధరించండి.. భవిష్యత్తును కాపాడుకోండి..!

**- న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మెన్, జడ్జీ డి.దుర్గాకళ్యాణి**



వన్ కే వాక్ ద్వారా ప్రజలకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పిస్తున్న జడ్జీ డి.దుర్గాకళ్యాణి, అడ్వకేట్లు, పోలీసులు

ఉరవకొండ, జూలై 18 ప్రభాతవార్త

ద్విచక్ర వాహనదారులు వాహనం నడిపే సమయంలో తప్పనిసరిగా తలకు హెల్మెట్ ధరించి భవిష్యత్తును కాపాడుకోవాలని మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మెన్, ఉరవకొండ మున్సీఫ్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జీ డి.దుర్గాకళ్యాణి అన్నారు. హెల్మెట్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించడానికిగాను గురువారం ఉదయం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసులతో కలిసి పట్టణంలో



విలేఖరులతో మాట్లాడుతున్న న్యాయ సేవాధికారి సంస్థ ఛైర్మెన్, జడ్జీ డి.దుర్గా కళ్యాణి

వన్ కే వాక్ నిర్వహించారు. స్థానిక కోర్టువద్ద నుండి ప్రారంభమైన వన్ కే వాక్ న్యాయవాదులు, పోలీసులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రధాన రోడ్డు గుండా క్లాక్ టవర్ కూడలి వరకు కొనసాగించారు. ఈ సందర్భంగా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మెన్ డి.దుర్గాకళ్యాణి మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సూచనలతో ప్రజల్లో అవగాహన పెంచడం కోసం వన్ కే వాక్ నిర్వహించడం జరిగిందన్నారు. ద్విచక్రవాహన దారులు ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని కోరారు. హెల్మెట్‌లేని ప్రయాణం ప్రమాదకరం, శిక్షార్హ నేరమని గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో యుపీఎస్ సీఐ సురేష్‌బాబు, న్యాయవాదులు బి.నాగేంద్ర, యం.రాజశేఖర్ ప్రసాద్, పి.ఆదినారాయణరెడ్డి, ఎ.దామోదర్‌నాయుడు, డి.జయరాజ్, యం.తుకారాం, ఎస్.సురేష్, యం.విజయ్‌కుమార్, చిన్నరాయుడు, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగుల హక్కులకోసం పోరాడిన నేత వీకే ఆదినారాయణరెడ్డి

**- చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన సీపీఐ**

ఉరవకొండ, జూలై 18 ప్రభాతవార్త



వీకే ఆదినారాయణరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

భూస్వాముల కుటుంబంలో జన్మించినా బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి, హక్కులకోసం పోరాడిన నేత దివంతగత కమ్యూనిస్టు యోధుడు వీకే ఆదినారాయణరెడ్డి అని సీపీఐ తాలుకా కార్యదర్శి జి.మల్లికార్జున, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పార్వతీ ప్రసాద్, తోపుడుబండ్ల సంఘం అధ్యక్షులు కె.బి.చక్రధర్ అన్నారు. పట్టణంలోని స్థానిక ప్రైవేటు బస్టాండ్‌లో గురువారం సీపీఐ, ఈశ్వర్ అల్లా తోపుడుబండ్ల సంఘం ఆధ్వర్యంలో వీకే 27వ వర్ధంతిను ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ తాలుకా కార్యదర్శి జి.మల్లికార్జున మాట్లాడుతూ జిల్లాకు సాగునీరు రావాలని, దున్నేవాడికే భూమిమీద హక్కు వుండాలని, కూలీలకు గిట్టుబాటు కూలీ ఇవ్వాలని పోరాడుతూ ఆయన చేసిన ప్రాణ త్యాగం, సేవలను జిల్లా ప్రజలు ఎప్పటికీ మర్చిపోరన్నారు. వీకే వారానికి ఒకరోజు ఉరవకొండకు ప్రాంతానికి వచ్చి సభలు, సమావేశాలు నిర్వహించేవారన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం మన బాధ్యతన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ వజ్రకరూరు మండల కార్యదర్శి డి.సుల్తాన్, ఏపీ రైతు సంఘం తాలుకా నాయకులు మంచినీళ్ళ ప్రసాద్, సీపీఐ నాయకులు రవి, అశ్వర్థమ్మ, చెన్నరాయుడు, గంగాధర్, ఎర్రిస్వామి, తోపుడుబండ్ల సంఘం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదుకు ఈనెల 28వ వరకు అవకాశం

**- సభ్యత్వ నమోదును ప్రారంభోత్సవంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ గౌతమ్‌కుమార్**

ఉరవకొండ, జూలై 18 ప్రభాతవార్త

జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదుకు ఈనెల 28వ తేదీ వరకు అవకాశం ఉందని అందుకోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తమ ఆధార్ కార్డు, పాస్‌పోర్టు సైజ్ ఫోటో, నామినీ ఆధార్ కార్డుతోపాటు 500 రూపాయలతో సభ్యత్వ రుసుంతో పార్టీ కార్యాలయంలో సంప్రదించాలని జనసేన పార్టీ ఉరవకొండ నియోజకవర్గ ఇంచార్జ్ గౌతమ్‌కుమార్ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌతమ్‌కుమార్ మాట్లాడుతూ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం 18వ తేదీ నుండి ప్రారంభమైందని అందులో భాగంగా ఇక్కడ ప్రారంభిస్తున్నామన్నారు. క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకున్న సభ్యులకు పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ 5 లక్షల ప్రమాద బీమా, గాయపడిన వారికి 50వేల రూపాయలు ఆసుపత్రి ఖర్చులకు మంజూరు చేసేలా నిర్ణయం తీసుకున్నారన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు భరోసా కల్పించేందుకు రాష్ట్రంలో ఏ పార్టీలో లేని విధంగా 5 లక్షల ప్రమాద బీమా అందించే నిర్ణయం తీసుకోవడం గొప్ప విషయమన్నారు. క్రియాశీలక సభ్యత్వం కోసం పార్టీ ఉరవకొండ కార్యాలయంలో మణికుమార్ మొబైల్ నంబర్ 77805 87551కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్లు, బెలుగుప్ప, కూడేరు మండలాల అధ్యక్షులు చంద్రశేఖర్, కేశవ, గోపాల్, సుధీర్, నగేష్, మండల కమిటీ నాయకులు దేవేంద్ర, రాజేష్, హరి, శంకర్‌నాయక్, రమేష్, మల్లేష్‌గౌడ్, మణికుమార్, ధనుంజయ, చిరు, నరేంద్ర, నీలకంఠ, భీమేష్, భోగేష్, రమేష్, భీమేష్, శివ, శేఖర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గౌతమ్‌కుమార్

## శాకంబరీదేవి అలంకరణకోసం కాయగూరలు, పండ్లు, ఆకుకూరలు అందించండి

**- భక్తులను కోరిన దుర్గాభవాని ఆలయ కమిటీ**

ఉరవకొండ, జూలై 18 ప్రభాతవార్త

ఆషాఢ గురుపూర్ణిమ సందర్భంగా ఈనెల 21వ తేదీన ఆదివారం దుర్గాభవాని అమ్మవారిని శాకంబరీ దేవిగా అలంకరించడం జరుగుతుందని అలంకారానికి భక్తులు ఎవరైనా తాజా కాయగూరలు, పండ్లు, ఆకుకూరలను అందించవచ్చని ఉరవకొండ పట్టణంలోని దుర్గాభవాని ఆలయ కమిటీ గురువారం ఒక ప్రకటనలో కోరింది. ఈనెల 20వ తేదీ శనివారం ఉదయం ఆలయ కమిటీకు లేదా ఆలయంలో కాయగూరలు, పండ్లు, ఆకుకూరలు అందించాల్సి ఉంటుందన్నారు. అమ్మవారి అలంకరణకు వాటిని భక్తులకు సుఖసంతోషాలు, సంపూర్ణ ఆయురారోగ్యాలు, అష్టైశ్వరాలు సిద్దిస్తాయన్నారు.

## ఉత్తీర్ణులైన విద్యార్థులు ఒరిజినల్ మార్కుల జాబితాలు తీసుకెళ్లండి

**-ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.మమత**

ఉరవకొండ, జూలై 18 ప్రభాతవార్త

2024 మార్చి, మే నెలలో జరిగిన ఇంటర్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు తమ ఒరిజినల్ మార్కుల జాబితాలను తీసుకెళ్లాలని ఎస్.కె.ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.మమత తెలిపారు. గురువారం ఆమె స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఉత్తీర్ణులైన విద్యార్థుల మార్కుల జాబితాలను ఇంటర్ బోర్డు అందించిందని తెలిపారు. విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి కళాశాల కార్యాలయంలో సంప్రదించి మార్కుల జాబితాలను పొందవచ్చని సూచించారు.

## హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

గుంతకల్లు, జూలై 18 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటనాయక్

ప్రభుత్వ ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ గురుకుల హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటనాయక్, పట్టణ కార్యదర్శి అఖిల్ అన్నారు. గురువారం సిపిఐ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఈ నెల 20వతేదీ నుండి 30వతేదీ వరకు రాష్ట్రంలోని 26 జిల్లాల్లో ప్రభుత్వ హాస్టళ్లను సందర్శించి సమస్యలు తెలుసుకుంటామని తెలిపారు. అలాగే ఇప్పటికే చాలా వసతి గృహాలు శిథిలావస్థకు చేరడంతో పాటు పలు వసతి గృహాలు మూతపడ్డాయని వాటిని వెంటనే తెరవాలని డిమాండ్ చేశారు. అలాగే హాస్టళ్ల ప్రహరీగోడలు, మరమ్మతు పనులు ప్రారంభించినప్పటికి మధ్యలోనే ఆగిపోయాయన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజన వసతి కల్పించాలని వారు కోరారు. ఈ సమావేశంలో పట్టణ సహాయ కార్యదర్శి రాజ్‌కుమార్, నాయకులు శ్యాంసుందర్, రోహిత్, షెక్షావలి, తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్‌ధారణ సురక్షితం



న్యాయవాదులు ర్యాలీ చేస్తున్న దృశ్యం

గుత్తి, జూలై 18 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తద్వారా ప్రమాదాలను నివారించవచ్చని అదనపు జిల్లా జడ్జి శ్రీహరి పేర్కొన్నారు. గురువారం న్యాయసేవాసమితి ఆధ్వర్యంలో హెల్మెట్ల వాడకంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీచౌక్ వద్ద విద్యార్థులు మానవహారం నిర్మించారు. జడ్జి మాట్లాడుతూ తన కుటుంబాలను దృష్టిలో వుంచుకుని ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ సేవ్ యువర్ లైఫ్ అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటరామిరెడ్డి, ఎస్ఐ నబీరసూల్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రామశర్మ, న్యాయవాదులు మనోహర్‌బాబు, మహమ్మద్‌రసూల్, నూర్, గుడ్‌షఫర్డ్ స్కూల్ కరస్పాండెంట్ విద్యాసాగర్, కోట సంరక్షణ సమితి అధ్యక్షులు విజయభాస్కర్‌చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే వికె వర్ధంతి

గుత్తి, జూలై 18 ప్రభాతవార్త



మాజీ ఎమ్మెల్యేకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, మాజీ ఎమ్మెల్యే వికె ఆదినారాయణరెడ్డి 27వ వర్ధంతి వేడుకలను గురువారం సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 1962లో గుత్తి ఎమ్మెల్యేగా పనిచేసిన ఆయన పేదల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని నాయకులు అన్నారు. ఎన్నో భూపోరాటాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రామదాసు, సహాయ కార్యదర్శి రమేష్, నరసింహయ్య, నజీర్, డేనియల్, షఫి, తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుతో వ్యక్తి మృతి

అమరాపురం, జూలై 18 ప్రభాతవార్త



మృతి చెందిన మడివాళప్ప

అమరాపురం గ్రామానికి చెందిన మడివాళప్ప (57) అనే వ్యక్తి పాముకాటుకు గురై మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. అమరాపురంలోని కోటవీధిలో నివాసం వుంటున్న మడివాళప్ప తన ఇంటి ముందు వున్న గడ్డివామి నుండి పశువుల మేత వేయడానికి వెళ్లగా పాము కాటుకు గురైనట్లు కుటుంబసభ్యులు తెలిపారు. తక్షణం అమరాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించగా మడకశిర ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించడంతో 108లో మడకశిర ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు బంధువులు తెలిపారు. సరైన వైద్యం అందకపోవడంతో మృతి చెందినట్లు బంధువులు, కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయంపై మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఆసుపత్రిని సందర్శించి డాక్టర్లు సక్రమంగా విధులు నిర్వహించకపోవడంతో పాముకాటుకు గురైన వ్యక్తి వైద్యసేవలు అందక మృతి చెందినట్లు తక్షణం దీనిపై చర్యలు తీసుకోవాలని సత్యసాయి జిల్లా కలెక్టర్‌కు సమాచారం అందించారు. అదేవిధంగా పాముకాటుకు గురై మృతి చెందిన మడివాళప్ప కుటుంబసభ్యులను పరామర్శించి మనోధైర్యం నింపారు.

## నేడు అమరాపురంకు ఎమ్మెల్యే రాక



మండల కన్వీనర్ గణేష్

అమరాపురం, జూలై 18 ప్రభాతవార్త

అమరాపురం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశానికి మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యే ఎంఎస్ రాజు శుక్రవారం పాల్గొంటారని అమరాపురం టిడిపి మండల కన్వీనర్ గణేష్ తెలిపారు. కావునా తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు అధికంగా హాజరై తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు ఊరేగింపుగా వెళ్లి ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఎన్‌డిఎ ప్రభుత్వ పాలన భేష్




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జగదీష్

గుంతకల్లు, జూలై 18 ప్రభాతవార్త

నూతనంగా ఏర్పడిన ఎన్‌డిఎ ప్రభుత్వ పాలన భేషుగా వుందని సిపిఐ కార్యదర్శివర్గసభ్యులు జగదీష్ అన్నారు. గురువారం బిటిపక్కీరప్ప భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో పరిపాలించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బటన్‌నొక్కే ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకుంటే ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజా సమస్యల పరిష్కారం దిశగా ముందుకు సాగుతున్నారన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పోలవం సందర్శన, నిర్మానుష్యంగా నెలకొన్న అమరావతి పరిస్థితులను సమీక్షించి వాటి పరిష్కారం దిశగా పాలన కొనసాగుతోందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పరదాల మరుగున ప్రజలకు దూరంగా వుంటే చంద్రబాబునాయుడు ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారన్నారు. అంతేకాకుండా మంత్రులు, ఎమ్మెల్యేలు అవినీతి దూరంగా వుండాలని చెప్పడం మంచి పరిణామమన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకులు గోవిందు, సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, నాయకులు మహేష్, రాములురాయల్, రామాంజినేయులుయాదవ్, ఎస్ఎండి గౌస్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా వికె ఆదినారాయణరెడ్డి వర్ధంది వేడుకలు :**

స్వాతంత్ర్యసమరయోధుడు, కామ్రేడ్ వికె ఆదినారాయణరెడ్డి 27వ వర్ధంతి వేడుకలను గురువారం సిపిఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆదినారాయణరెడ్డి ప్రజా సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటాలుచేశారని వారు పేర్కొన్నారు.

## రైల్వే కార్మికులకు క్రీడాపోటీలు ప్రారంభం



క్రీడాపోటీలను సీనియర్ డిఎంఇ ప్రారంభిస్తున్న దృశ్యాలు



గుత్తి, జూలై 18 ప్రభాతవార్త

ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రైల్వే కార్మికుల సౌకర్యార్థం క్రీడాపోటీలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. రైల్వే ఇనిస్టిట్యూట్ క్రీడామైదానంలో క్రికెట్ పోటీలను డీజిల్‌షెడ్ సీనియర్ డిఎంఇ ప్రమోద్ ప్రారంభించారు. పోటీల్లో భాగంగా రాజస్థాన్ రాయల్, ఇంజనీరింగ్ విభాగం నడుమ తొలి పోటీ జరిగింది. ఇనిస్టిట్యూట్‌లో వాలీబాల్, లాంగ్ టెన్నీస్, క్యారమ్స్, షటిల్, టేబుల్‌టెన్నీస్ పోటీలను నిర్వహిస్తామని కమిటీ పేర్కొంది. ఈ కార్యక్రమంలో రైల్వే ఇనిస్టిట్యూట్ వైస్‌ఛైర్మన్ మనోజ్, కార్యదర్శి రవికుమార్, కోశాధికారి కృష్ణ, కమిటీ సభ్యులు, రైల్వే ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఎం నేత వీరన్న వర్ధంతి

గుత్తి, జూలై 18 ప్రభాతవార్త



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పట్టణంలోని జెడ్‌వీరారెడ్డి కాల నీలో గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకుడు వీరన్న 6వ వర్ధంతి వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వీరన్న ఆశయాలను ముందుకు తీసుకెళతామని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు నల్లప్ప అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నిర్మల, మల్లికార్జున, బాలరంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వక్కతోట రైతులు సస్యరక్షణ ద్వారా లబ్ది పొందండి

**-ఉద్యానవన అధికారి చిన్నరెడ్డియ్య**



వక్కతోటలను పరిశీలిస్తున్న అధికారులు

అమరాపురం, జూలై 18 ప్రభాతవార్త

మండలంలోని వక్కతోట, తమలపాకు తోటల రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టి లబ్ది పొందాలని ఉద్యాన అధికారి చిన్నరెడ్డయ్య తెలిపా రు. మండలంలోని హలుకూరు, అమరాపు రం, తమ్మడేపల్లి గ్రామాల్లోని తోటల పరిశీలిన నిమిత్తం పర్యటించారు. ఈ సందర్భంగా రైతులు చేపట్టాల్సిన చర్యలపై సూచనలు, సలహాలు ఇచ్చారు. వక్కలో రసం పీల్చు పురుగుల బెడద ఎక్కువగా వున్న కారణంగా ఆకులు పాలిపోయి పండుబారుతున్నాయని రసం పీల్చు పురుగుల నివారణకు మొదటి పిచికారిగా రీజెంట్ 2 ఎంఎల్ లీటర్ నీటికి పిచికారి చేయాలని, 7 రోజుల తరువాత బ్రిపిజెన్ 1.5 ఎంఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. ఆకుమచ్చ తెగులు సోకినట్లు అయితే బాన్ అనే మందును ఒక గ్రాము లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని, 10 రోజుల తరువాత బోర్డో మిశ్రమము 1 శాతం పిచికారి చేయాలన్నారు. పెంకు పురుగు ఉన్నట్లు అయితే మార్షల్ 2 ఎంఎల్ లీటర్ నీటికి పిచికారి చేయడం ద్వారా వక్క చెట్లకు సోకే తెగులు నుండి కాపాడుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మంజునాథ్, విలేజ్ అగ్రికల్చర్ రంగనాథ్, రైతులు పాల్గొన్నారు.

05ATP18_05ATP18.qxd 18-07-2024 PM 10:33 Page 1



## ప్రజా సమస్యలపై దృష్టి సారించండి

- ఆర్డీఓ భాగ్యరేఖ



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ

**ఓబుళదేవరచెరువు, జూలై 18, ప్రభాతవార్త**

వివిధ కారణాలతో కార్యాలయాలకు వచ్చే ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు దృష్టి సారించాలని పుట్టపర్తి ఆర్డీఓ భాగ్యరేఖ రెవెన్యూ అధికారులకు సూచించారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఖాజాబీ, విఆర్ఓలతో ఆర్డీఓ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.... ఇటీవల కాలంలో కులధృవీకరణ, ఆదాయ ధృవీకరణ, రెసిడెన్స్ పత్రాల మంజూరులో జాప్యం జరిగినట్లు తనదృష్టికి వచ్చిందన్నారు. సకాలంలో సర్టిఫికెట్స్ అందేలా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. భూ సమస్యలు, నేషనల్ హైవేకు సంబంధించిన భూ సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో డిప్యూటి తహశీల్దార్ జాకీర్‌హుసేన్, విఆర్ఓలు గంగాధర్, ఆంజనేయులు, రమణ, శ్రీలత, లోకేశ్వరి, నాగరాజు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి



ఎమ్మెల్యే జె.సి అశ్మిత్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

**తాడిపత్రిఅర్బన్, జూలై 18 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని యల్లనూరురోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఘుమ ఘుమలు రెస్టారెంట్‌ను గురువారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ప్రారంభించారు. ఇందులో భాగంగా రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డికి రెస్టారెంట్ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే రెస్టారెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెస్టారెంట్‌కు వచ్చే కస్టమర్లకు నాణ్యతతో కూడిన రుచికరమైన ఆహారపదార్థాలను అందించాలని వారికి సూచించారు. ఎమ్మెల్యే వెంట పలువురు తేదేపా నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## టిడిపి రాష్ట్ర బీసి సెల్ కార్యదర్శికి మాతృవియోగం

- పరామర్శించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి



బీసి సెల్ కార్యదర్శిని ఓదార్చుతున్న మాజీ మంత్రి పల్లె

**ఓబుళదేవరచెరువు, జూలై 18, ప్రభాతవార్త**

ఓడీచెరువు మండలం దిగువపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసి సెల్ కార్యదర్శి జెరిపిటి అంజినప్ప తల్లి గురువారం మాతృవియోగం చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి దిగువపల్లి గ్రామానికి వెళ్లి సాలెమ్మ భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం శోకసంద్రంలో ఉన్న జెరిపిటి అంజినప్ప కుటుంబాన్ని ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబంలో పెద్దదిక్కును కోల్పోవడం చాలా బాధకరం అన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి బీసి సెల్ కార్యదర్శి మాతృవియోగం పట్ల ఫోన్ ద్వారా పరామర్శించి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పల్లె వెంట కన్వీనర్ జయచంద్ర, ప్రధాన కార్యదర్శి పీట్ల సుధాకర, రైతు మీడియా కోఆర్డినేటర్ జాకీర్ అహ్మద్, నియోజకవర్గ బీసి సెల్ కార్యదర్శి ఇడగొట్టు ఆంజనేయులు, మాజీ ఎంపిటిసిలు రాజారెడ్డి, బడిశం రామాంజినేయులు, మాజీ కన్వీనర్ రామానాయుడు, నాయకులు ఆంజన్‌రెడ్డి, బూదిలి సాంబశివారెడ్డి, నారపరెడ్డి, బిళ్లూరు శ్రీనివాసులు, డ్రిప్పు నాగరాజు, కరుణాకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సూరి, మహేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ శంకర్‌రెడ్డి, పీట్ల మనోహర్, మల్లికార్జున తదితరులు ఉన్నారు.

## ఘనంగా వికె ఆదినారాయణరెడ్డి వర్ధంతి



వికె ఆదినారాయణరెడ్డి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**తాడిపత్రిఅర్బన్, జూలై 18 ప్రభాతవార్త**

స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ ఎమ్మెల్యే కమ్యూనిస్టు యోధుడు కీర్తిశేషులు కామ్రేడ్ వికె ఆదినారాయణరెడ్డి 27వ వర్ధంతి వేడుకలను గురువారం స్థానిక సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నెహ్రూ పార్కులో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవియాదవ్ మాట్లాడుతూ కామ్రేడ్ ఆదినారాయణరెడ్డి పేదల పక్షపాతి అని పేదల సమస్యల పరిష్కారం కోసం పరితపించేవారన్నారు. జిల్లాలో భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించారన్నారు. భూమిలేని నిరుపేదలకు భూములు పంచే కార్యక్రమంలో క్రియాశీలకంగా పనిచేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఆయన పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. సాగునీటి ప్రాజెక్టుల పైన నిరంతరం, కరువు జిల్లాగా వున్న అనంతపురం జిల్లాను కరువు కోరల నుండి కాపాడాలని మిలిటెంట్ ఉద్యమాలు కొనసాగించిన మహావ్యక్తి అన్నారు. భవిష్యత్తులో ఆయన ఆశయాలకు అనుగుణంగా ముందుకు వెళతామని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి రామాంజినేయులు, ఎఐటియుసి నాయకులు రమణ, ఉమాగౌడ్, శ్రీనివాసులు, బాష, శివ, రంగమ్మ, ప్రసాద్, సాయిదా, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌పికుంటలో ఆల్ట్రా మెగా సోలార్ భద్రత ఆడిట్

**నంబులపూలకుంట, జూలై 18, ప్రభాతవార్త:**

శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన అల్ట్రా మెగా సోలార్ పార్క్ ఎన్‌పికుంట యొక్క భద్రతా ఆడిట్‌ను నిర్వహించడం జరిగింది. ఆల్ట్రా మెగా సోలార్ భద్రత ఆడిట్‌కు ఆక్టోపస్ డిఎస్పి సి.రాజిరెడ్డి ఆద్వర ్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కదిరి ఎన్‌డిపిసి శ్రీలత, ఇంటిలిజెన్స్ సిఐ నీలకంఠ, ఎస్సై సోమశేఖర్, కదిరి డివిజన్ ఇంటెలిజెన్స్ ఎస్సై రాము, ఎన్‌పికుంట ఎంఆర్ఓ నాగేంద్ర, కదిరి ఫైర్ ఎస్ఎఫ్ఓ యు.మన్సూర్, కె.రామమోహన్, ఏజియం, ఎన్‌టిపిసి, అరుణ్ ఏపిఎస్‌పిడిఎల్, అయాన్, ఆదని, స్ప్రింగ్ కంపెనీ, ఎన్‌పికుంట ఎస్సై శ్రీధర్‌లు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు వద్దు
# అమ్మాయిల చదువు ముద్దు

- సిడిపిఒ భారతి



మట్లాడుతున్న సిడిపిఒ భారతి

**యల్లనూరు, జూలై 18 ప్రభాతవార్త**

బాల్య వివాహాలు వద్దు - అమ్మాయిల చదువు ముద్దు అని సిడిపిఒ భారతి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాలలో భేటీ బచావో భేటీ పడావో బాల హక్కులు, చట్టాల గురించి అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ భారతి మాట్లాడుతూ బాల్య వివాహాలు సమాజ ప్రగతికి అవరోధాలన్నారు. వాటిని ఆపడంతో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. బాల్య వివాహాల వల్ల అనేక అనర్థాలు జరుగుతాయన్నారు. చిన్న వయసులోనే గర్భం దాల్చడం, అనారోగ్యాలకు గురికావడం జరుగుతుందన్నారు. మహిళా శిశు సంక్షేమం ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణ కోసం చైల్డ్‌హెల్ప్ లైన్ 1098ను నిర్వహిస్తు న్నామని మీకు ఏదైనా సమస్య వస్తే 1098కు ఉచితంగా కాల్ చేసి తెలిపినట్లు అయితే సిబ్బంది స్థానిక అధికారుల సమన్వయంతో బాల బాలికలను రక్షించే బాధ్యత తీసుకుంటామన్నారు. బాల్య వివాహాలు వద్దు - అమ్మాయిల చదువు ముద్దుకు సంబంధించి నాటిక, పాటలతో కళాజాత బృందం పిల్లలను చైతన్యపరిచారు. అనంతరం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ శ్వేత, ఎఒ రామచంద్రా రెడ్డి, ఎంఇఒ చంద్రశేఖర్, ఎంఇఒ-2 పరమేశ్వర్‌రెడ్డి, డాక్టర్ లోకేష్‌కుమార్, ఎఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజమణి, ఎస్ఐ శ్రీలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ వికె ఆదినారాయణరెడ్డి వర్ధంతి



వికె ఆదినారాయణరెడ్డి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**యాడికి, జూలై 18 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని నారాయణస్వామికాలనీలో గురువారం కామ్రేడ్ వికె ఆదినారాయణరెడ్డి 27వ వర్ధంతిని సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్ట్ సాధనకు, రాయలసీమ అభివృద్ధి కోసం అనంతపురం జిల్లాను కరువు కోరల నుండి కాపాడాలని మిలిటెంట్ ఉద్యమాలు నిర్వహించారని పేర్కొన్నారు. భూమిలేని, ఇంటి పట్టాలు లేని పేదలకు భూ పోరాటాలు చేసి నిరుపేదలకు భూములు, ఇంటి పట్టాలు పంపిణీ కార్యక్రమంలో క్రియాశీలకంగా పనిచేశారన్నారు. నిరంతరం నిరుపేద బడుగు, బలహీన వర్గాలు, రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, తాగునీరు, సాగునీటి పరిష్కారం కోసం ముందుండి పోరాడారన్నారు. యాడికి కాలవకు వికె ఆదినారాయణరెడ్డి నామకరణం చేయాలని మండల కమిటీ తీర్మానించి జిల్లా, రాష్ట్ర కమిటీ ద్వారా ప్రభుత్వానికి పంపాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు శ్రీరాములు, వికె విశ్వనాథరెడ్డి, సిపిఐ తాడిపత్రి నియోజకవర్గం కార్యదర్శి రంగయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరాముడుయాదవ్, సిపిఐ సీనియర్ నాయకులు నీలూరు లక్ష్మయ్య, సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్‌రఫీ, స్టాంపు రైటర్ జూటూరు అబ్దుల్‌రజాక్, రైతు సంఘం అధ్యక్షులు ఓబిరెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు జూటూరు బషీర్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రామాంజినేయులు, సిపిఐ నాయకులు బండారు రాఘవ, గరిడి శివన్న, సూర్యనారాయణ, చౌడయ్య, బాలన్న, కుళ్లాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పెట్టుబడి సాయం మంజూరు చేయాలి



వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**పుట్లూరు, జూలై 18 ప్రభాతవార్త**

ప్రభుత్వం రైతులకు ప్రకటించిన పెట్టుబడి సాయం 20 వేల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేయాలని రైతు సంఘం, వ్యవసాయకార్మిక సంఘం, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం సచివాలయాల్లో వినతిపత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 ఖరీఫ్, రబీ ఇన్సూరెన్స్ ప్రకటించాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఉపాధి కూలీలకు 200 రోజుల పనులు కల్పించాలని కోరుతూ మండలంలోని అన్ని సచివాలయాల్లో వినతిపత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.సూరి, రైతు సంఘం మండల కార్యదర్శి జి.వెంకటచౌదరి, అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు టి.పెద్దయ్య, ఎర్రినాగప్ప, కెవిపిఎస్ మండల కార్యదర్శి నాగభూషణం, రైతులు పెద్దయ్య, పుల్లయ్య, గురుస్వామి, నాగార్జున, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు



ప్రత్యేక కౌంటర్‌ను ప్రారంభించిన తహశీల్దార్ మల్లికార్జునస్వామి

**పుట్లూరు, జూలై 18 ప్రభాతవార్త**

పుట్లూరు మండలంలో నిత్యావసరసరుకుల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ మల్లికార్జునస్వామి తెలిపారు. మండల కేంద్రంలోని శ్రీరామ సూపర్ మార్కెట్‌లో ప్రజలకు నేరుగా బియ్యం, కందిపప్పు రాయితీ ధరలతో అందచేయడం జరుగుతోందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సరుకులను పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ పేర్కొన్నారు.

## గురుపౌర్ణమి వేడుకలకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు



గురుపౌర్ణమి వేడుకలకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌ను ఆహ్వానిస్తున్న సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు

**నల్లచెరువు, జూలై 18, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని 42వ జాతీయ రహదారి ప్రక్కలన ఉన్న సాయిబాబా దేవస్థానం నందు ఈ నెల 21వ తేదిన గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు గురువారం కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ నివాసానికి వెళ్ళి ఆయనను దుశ్శాలువతో సన్మానించి సాయిబాబా చిత్రపటాన్ని అందజేసి గురుపౌర్ణమి వేడుకలకు పత్రికను అందజేసి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ రాజశేఖర్, పడమూరి నగేష్‌కుమార్, కరే రవిశంకర్, ఇట్ట నగేష్, ఇట్ట హరీష్‌కుమార్, పడమూరి సుభాష్, సతీష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

**యాడికి, జూలై 18 ప్రభాతవార్త**

మండలంలోని రాయలచెరువు గ్రామంలో వున్న లీలావతి వృద్ధాశ్రమంలో ప్రభుత్వ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆషాడ ప్రదోష త్రయోదశిని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. ఆషాడ మాసమును పురస్కరించుకుని వృద్ధులకు ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వైద్య సిబ్బంది సుమతిదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి దేవరాజన్, వైద్యులు అప్పయ్య, వైద్య సిబ్బంది షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**యాడికి, జూలై 18 ప్రభాతవార్త**



మొక్క నాటుతున్న ఎంపిడిఒ సావిత్రి

మండలంలోని ప్రతి ఒకరూ మొక్కలునాటి వాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టాలని గురువారం ఎంపిడిఒ సావిత్రి పేర్కొన్నారు. వేములపాడు, నగరూరు. యాడికి ఎంపిడిఒ కార్యాలయం ఆవరణలో దాదాపు 260 మొక్కలను నాటారు. పర్యావరణ సమతుల్యత కొరకు ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని ఎంపిడిఒ కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఒ రమేష్, ఇఒఆర్‌డి వెంకటేష్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై విజయ్‌సాయిరెడ్డి వ్యాఖ్యలు సరికాదు



ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న జర్నలిస్టులు

**కదిరి, జులై 18 ప్రభాతవార్త**

మీడియా ప్రతినిధులపై వైసీపీ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి చేసిన అనుచిత అవమాన అహంకార మాటలను ఉపసంహరించుకుని, జర్నలిస్టులకు క్షమాపణ చెప్పాలని కోరుతూ మహాజన జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎల్లంరాజు ఆధ్వర్యంలో గురువారం కదిరి ఆర్ అండ్ బి బంగ్లా వద్ద కదిరి పట్టణ వర్కింగ్ జర్నలిస్టులు, నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మహాజన జర్నలిస్ట్ ఫెడరేషన్‌జిల్లా అధ్యక్షుడు ఎల్లంరాజు మాట్లాడుతూ.. విజయ్ సాయిరెడ్డి, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్‌పై వస్తున్న ఆరోపణ వ్యవహారం గురించి, పాత్రికేయ సమావేశంలో, విజయసాయిరెడ్డిని ప్రశ్నించిన మీడియా ప్రతినిధులను, ఏరాపోరా అంటూ మాట్లాడి మీడియా ప్రతినిధులను అవమాన పరిచారన్నారు. బాధ్యత గల పదవిలో ఉండి సభ్యత సంస్కారం లేకుండా మాట్లాడిన తీరు సరైంది కాదన్నారు. బేషరతుగా మీడియా ప్రతినిధులకు క్షమాపణ చెప్పకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కదిరి పట్టణ వర్కింగ్ జర్నలిస్టులు అమృతరాజ్, సోమశేఖర్, హరి యాదవ్, రాము, చలపతి, మాధవ్, హరి, సునీల్, ఫారూక్, సాదిక్, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ధర్మవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లాఎస్పీ వి.రత్న



పోలీస్‌స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలిస్తున్న ఎస్పీ

**ధర్మవరం, జులై 18 ప్రభాతవార్త**

ధర్మవరం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌ను జిల్లాఎస్పీ వి.రత్న ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు చిన్నారులపై జరిగే నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించి అటువంటి నేరాలకు పాల్పడే వారి పట్ల క ఠినంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ వి.రత్న పోలీసు అధికారులను ఆదేశించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా ఎస్పీ మొట్టమొదట ధర్మవరం వన్‌టౌన్ సర్కిల్ పోలీస్‌స్టేషన్‌ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిసెప్షన్ కౌంటర్, లాకప్ గదులు, పట్టుబడిన ద్విచక్ర వాహనాలు, పోలీస్‌స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసులపై ఆరాతీశారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ చేయడంలో స్థానిక సమస్యలు, సవాళ్లను గురించి స్థానిక పోలీసు అధికారుల ద్వారా తెలుసుకున్నారు. ధర్మవరం పట్టణంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు ఎన్ని పని చేస్తున్నవి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారను. సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా అంకితభావంతో పని చేయాలని ఎస్పీ ఆదేశించారు. ఎస్పీ వెంట సిఐ సుబ్బరాయుడు, సిబ్బంది ఉన్నారు.

## డాక్టర్ల నిర్లక్ష్యంతో పాముకాటుతో ఆసుపత్రికి వచ్చిన వ్యక్తి మృతి

- డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ మంత్రిని కోరిన ఎమ్మెల్యే రాజు



ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే రాజు

**మడకశిర టౌన్, జులై 18 ప్రభాతవార్త**

మడకశిర సర్వజన ప్రభుత్వాసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే రాజు డాక్టర్ల నిర్లక్ష్య వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేసి నిర్లక్ష్య డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఆరోగ్య మంత్రిని ఫోన్ ద్వారా ఎమ్మెల్యే రాజు కోరారు. వివరాల్లోకి వెళితే అమరాపురం మండలంకు చెందిన మడివాలప్ప అనే రైతు గడ్డి వాము వద్ద గడ్డిని తీసుకొని పశువులకు వేసే సమయంలో పాముకాటుకు గురయ్యాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అమరాపురంప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పాముకాటు మందులు ఆసుపత్రిలో లేకపోవడంతో ప్రథమ చికిత్స చేసిన వైద్యులు మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని సిఫార్సు చేశారు. కుటుంబ సభ్యులు తిరిగి బాధితున్ని మడకశిర ప్రభుత్వాసుపత్రికి తీసుకొచ్చారు. వైద్యులు చికిత్స చేస్తుండగానే మడివాలప్ప మృతి చెందారు. అదే సమయంలో ఆసుపత్రికి ఆకస్మికంగా తనిఖీకి వెళ్లిన ఎమ్మెల్యే రాజు వద్ద కుటుంబ సభ్యులు గోడున విలపించారు. ప్రభుత్వాసుపత్రిలో పాముకాటు మందు లేకపోవడం పట్ల డ్యూటీలోని డాక్టర్ల నిర్లక్ష్యం పట్ల ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంటనే ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో ఫోన్‌లో మాట్లాడి నిర్లక్ష్యం వహించిన డాక్టర్ల పట్ల చర్యలు తీసుకోవాలని కోరారు. మృతుని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఓదార్చారు.

## తాగునీటి కోసం ధర్నా



రోడ్డుపై ధర్నా చేస్తున్న దృశ్యం

**విడపనకల్లు, జూలై 18 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని శ్రీసత్యసాయి సమ్మర్‌స్టోరేజ్ ట్యాంక్‌లో పూర్తిస్థాయి నీరు అడుగంటిపోవడంతో మండల ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీటి ఇబ్బందులను తీర్చాలని కోరుతూ గురువారం 42వ జాతీయ రహదారిపై ఖాళీ బిందెలతో రాస్తారోకో చేపట్టారు. తమ కాలనీలకు గత నెల రోజులుగా కొళాయిలకు తాగునీరు సరఫరా కావడం లేదని ఇప్పటి వరకు అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోలేదన్నారు. గత నెల రోజులుగా తాగునీటి కోసం అల్లాడుతున్నామని ఎంతకి అధికారులు స్పందించకపోవడంతో ధర్నాకు దిగామంటూ మండల కేంద్రంలోని సుబ్బలక్ష్మి, వడ్డే కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని తాగేందుకు నీరు లేక నెల రోజుల నుండి ప్రజలు కన్నీరు పెడుతూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బిందెడు నీటి కోసం అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ఒకపక్క అధికారులు మరోపక్క పాలకులు పట్టించుకున్న పాపానపోలేదన్నారు. దీంతో మండిపోయిన మహిళలు ఖాళీ బిందెలతో ధర్నా చేపట్టారు. రోడ్డుపై బైటాయించి నినదించారు. వీరి నిరసనతో వాహనాల రాకపోకలు స్తంభించి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మహిళలను సముదాయించారు. కాలనీలో నెల రోజుల నుండి తాగునీటి ఎద్దడితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మహిళలు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఐ ఖాజాహుస్సేన్ ఆర్‌డబ్ల్యుఎస్ అసిస్టెంట్ ఇంజనీర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. నీటి సమస్య తీరుస్తామని ఎఇ ధనుంజయ హామి ఇవ్వడంతో ఆందోళన విరమించారు. సకాలంలో అధికారులు స్పందించి మండలంలో నెల రోజుల నుండి నెలకొన్న నీటి ఎద్దడి సమస్యను తక్షణమే పరిష్కరించాలంటూ కాలనీ మహిళలు రోడ్డుపైకి వచ్చ ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఇలాంటి కష్టాల కడలిలో అధికారులు, పాలకులు స్పందించకపోవడం సిగ్గుచేటుగా ఉందని అన్ని వర్గాల వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే తాగునీటి ఎద్దడిని పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా వుందని తమ కాలనీలకు తాగునీరు అందించాలని ప్రజలు, మహిళలు డిమాండ్ చేశారు.

## లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ కమిటీ ఏర్పాటు

**ధర్మవరం రూరల్, జులై 18 ప్రభాతవార్త**



ఎంపిక చేయనున్న నూతన కార్యవర్గ సభ్యులు

పట్టణంలోని లక్ష్మి చెన్నకేశవపురంలో లయన్స్ కంటి ఆసుపత్రి ఆవరణంలో 2024-25 సంవత్సరపు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు సభ అధ్యక్షులు గూడూరు మోహన్ దాస్, సభ నిర్వహణ, లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు వెంకటస్వామి తెలిపారు. నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి మాజీ గవర్నర్ లయన్ రమేష్ నాథ్‌రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా వేణుగోపాలాచార్యులు, కార్యదర్శిగా రమేస్‌బాబు, కోశాధికారిగా నాగేంద్ర, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా ఒకటవ ఉపాధ్యక్షులుగా ప్రసాద్, రెండవ ఉపాధ్యక్షులుగా జగదీశ్వర ప్రసాద్, మూడవ ఉపాధ్యక్షులుగా పుట్లూరు నరసింహులు, క్లబ్ సర్వీస్ చైర్మన్‌గా కొత్త శ్రీరాములు, మెంబర్‌షిప్ చైర్మన్‌గా వెంకటేష్‌కుమార్, క్లబ్ అడ్మినిస్ట్రేటివ్‌గా, జి.రాధాకృష్ణ, ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

## హాసన్ జిల్లాలో ఏనుగు తొక్కి వ్యక్తి మృతి

**హాసన్ ,జూలై 18,ప్రభాతవార్త ప్రతినిధి**

హాసన్ జిల్లా సకలేశపుర తాలూకా వాటేహళ్లిలో జరిగిన అడవిఏనుగు దాడిలో ఒకవ్యక్తికి తీవ్రమైన గాయాలై ఆసుపత్రిలో చికిత్సపొందుతూ గురువారం మృతి చెందాడు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు వాటేహళ్లికు చెందిన దివాకరశెట్టి (62) తన ఇంటి నుంచి బజారుకు వెళుతుండగా అడవి ఏనుగు హఠాత్తుగా పొదలనుంచి వచ్చి దాడి చేసింది.ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన దివాకరశెట్టిని చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్చారు.అక్కడ ఆయన మృతి చెందాడు.ఈమేరకు సకలేశపుర పోలీసు స్టేషన్‌లో కేసు దాఖలు అయ్యింది.

